ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 31.05.2026 సమయం:18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశ వ్యాప్తంగా వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, ప్రధానమంత్రి నరేంద్రమోదీ కోరారు. ఈరోజు మన్ కీ బాత్ 134 సంచికలో దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని ప్రసంగించారు.

2. ఎంప్లాయిస్ హెల్త్ స్కీంను మరింత పటిష్టంగా అమలు చేయడానికి అవసరమైన విధి విధానాలపై ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.

3. తెలంగాణలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు తగిన కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

4. పేదలకు అనారోగ్య పరిస్థితుల్లో ఆదుకునే ఆత్మీయ బంధువుగా ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం దోహదపడు తోందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.

**ఎండలు**

దేశ వ్యాప్తంగా వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, ఉష్ణోగ్రతలు పెరుగుతున్న క్రమంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచించారు. ఈరోజు మన్ కీ బాత్ 134వ సంచికలో దేశ ప్రజలను ఉద్దేశించి ఆయన

ప్రసంగించారు. ఎండలో బయటకు వెళ్లాల్సి వస్తే తగిన భద్రతా ప్రమాణాలు పాటించాలని, తగిన మంచినీటిని తాగుతూ, డీహైడ్రేషన్ కు గురి కాకుండా చూసుకోవాలని ఆయన కోరారు. ఈ విషయంలో వివిధ ప్రభుత్వ శాఖలు జారీ చేసిన మార్గ దర్శకాలను పాటించాలని కోరారు.

**<u>బైట్</u> ... ఎండలు**

**మామిడి**

ఫలరాజమైన మామిడి పండుకు ఎంతో ప్రత్యేకత ఉందని మన దేశంలో వివిధ రాష్ట్రాల్లో దొరికే మామిడి పండ్లు ప్రపంచంలో మరెక్కడా లభించవని ప్రధానమంత్రి మన్ కీ బాత్ లో పేర్కొన్నారు. మామిడిపండ్లు, కాయలతో తయారు చేసే వివధ రకాల పానీయాలు, వేసవి తాపాన్ని తగ్గించే పలు రకాల షర్బత్ ల గురించి ఆయన ప్రస్తావించారు. ఏక్ భారత్ - శ్రేష్ట్ భారత్ స్ఫూర్తిని ఈ పానీయాల రుచులు ఆవిష్కరిస్తాయని ఆయన అన్నారు.

**<u>బైట్</u> - ఎంకెబి మామిడి**

**ఎంకెబి - గిరిజా అమ్మ**

సూక్ష్మ స్థాయిలో మొదలైన ఒక చిన్న ప్రయత్నం భవిష్యత్తులో గొప్ప ఫలితాన్ని అందిస్తుందనడానికి తమిళనాడుకు చెందిన గిరిజా అమ్మ ప్రత్యక్ష ఉదాహరణ అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మన్ కీ బాత్ లో పేర్కొన్నారు. చెన్నైలోని గరోడియా హిందూ విద్యాలయంతో పాటు.. 15 పాఠశాలలను నిర్వహిసస్తున్న గిరిజా అమ్మ సైనికుల కోసం ఒక్కో విద్యార్థి నుంచి ప్రతిరోజు ఒక రూపాయి చొప్పున విరాళంగా సేకరించారని నరేంద్రమోదీ చెప్పారు. అలా సేకరించిన విరాళాల మొత్తంతో ఆమె తనకు 40 లక్షల రూపాయల చెక్కును అందజేశారని ప్రధానమంత్రి వెల్లడించారు. సైనికుల సేవకు తమ వంతు సహకారం అందించిన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు.

**<u>బైట్</u> - ఎంకెబి గిరిజా అమ్మ**

దేశంలో క్రీడాభివృద్ధికి తగిన ప్రేరణాత్మకమైన సదుపాయాలు ఉండడం వల్ల క్రీడాకారులు అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ మన్ కీ బాత్ కార్యక్రమంలో పేర్కొన్నారు. అథ్లెటిక్స్‌లో ఇటీవల రాంచీలో జరిగిన జాతీయ సీనియర్ ఫెడరేషన్ పోటీల్లో క్రీడాకారులు నాలుగు జాతీయ రికార్డులను నెలకొల్పడాన్ని నరేంద్ర మోదీ ప్రశంసించారు. వారిలో ఇద్దరు అథ్లెట్లు గురిందర్‌వీర్ సింగ్, అనిమేష్ కుజూర్ లతో మన్ కీ బాత్ లో ఆయన ఈరోజు ప్రత్యక్షంగా సంభాషించారు.

**బైట్ - ఎంకెబి స్పోర్ట్స్**

**నదులు**

నదులు మన నాగరికత వృద్ధికి అసలైన ఆనవాళ్లు. నదులను సంరక్షించడం మనందరి బాధ్యత అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ మన్ కీ బాత్ లో అన్నారు. ఈ సందర్భంగా ఉత్తరప్రదేశ్ లో బస్తీకి చెందిన ఆకాశ్ గుప్తా మనోరమ నదిని పరిశుభ్రం చేయడాన్ని ఆయన ప్రధానంగా ప్రస్తావించారు. ఆకాశ్ గుప్తా తన స్నేహితులతో కలిసి ఆ నదిని శుభ్రం చేసి ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలిచారని ఆయన పేర్కొన్నారు.

**బైట్ ... నది శుభ్రత**

**నెదర్లాండ్స్**

మనదైన భారతీయ ఘన వారసత్వాన్ని పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత. దేశానికి సంబంధించిన అమూల్యమైన, అపురూపమైన చారిత్రక వారసత్వాన్ని భావి తరాలకు అందించడానికి మనం నిరంతరం కృషి చేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. తాను ఇటీవల నెదర్లాండ్స్ పర్యటనకు వెళ్లిన సందర్భంలో ఆ దేశ ప్రభుత్వం తనకు చోళుల కాలం నాటి పురాతన రాగి ఫలకాలను భారతదేశానికి తిరిగి అప్పగించారని, వాటిలో 21 పెద్ద, మూడు చిన్న రాగి ఫలకాలు ఉన్నాయని, ఇవి చోళ సామ్రాజ్య చారిత్రక చిహ్నాలుగా మనకు అందిన గొప్ప సంపద అని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

**బైట్ - ఎంకెబి రాగి ఫలకాలు**

**రాంచందర్ రావు**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ మనసులో మాటను ఆవిష్కరించే నేటి 134వ సంచిక 'మన్ కీ బాత్' ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు అన్నారు. ఈరోజు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ నాయకులతో పాటు ఆయన ఈ కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... క్రీడాకారుల విజయగాథలు, సమాజ సేవకు అంకితమైన ఎందరో వ్యక్తుల జీవనరేఖ లను ప్రధానమంత్రి పేర్కొనడం ప్రశంసనీయమన్నారు.

బైట్ ... రాంచందర్ రావు

HYD -PTC

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

ప్రతి నెలా 'మన్ కీ బాత్' కార్యక్రమం ఎప్పుడు వస్తుందా అని, దేశంలోని కోట్లాది మంది ప్రజలు ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తుంటారనీ, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఈరోజు మన్ కీ బాత్ కార్కక్రమం వీక్షించిన అనంతరం కేంద్ర మంత్రి మీడియాతో మాట్లాడారు. ప్రధానిగా మోదీ అధికారం చేపట్టి 12 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా దేశంలో వివిధ సంస్కరణలు ద్వారా విప్లవాత్మక మైన మార్పులు వచ్చాయినీ పేర్కొన్నారు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా జాతీయ రహదారుల విస్తరణ, రైల్వే నెట్వర్క్ ను పెంచడం, నూతన రైళ్లను ప్రవేశపెట్టడం, రైల్వే రంగంలో సరికొత్త సాంకేతికతను అందుబాటులోకి తెచ్చామని అన్నారు.

MSM/RNU/HYD

**ANNOUNCEMENT**

ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రసంగానికి తెలుగు అనువాదం ఈ రాత్రి 8
గంటలకు పునఃప్రసారమవుతుంది.

**EHS:**

ఎంప్లాయిస్ హెల్త్ స్కీం...ఈ హెచ్ ఎస్ అమలుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు సమీక్ష నిర్వహించారు. ట్రస్ట్ సభ్యులుగా ఉద్యోగ సంఘాల నుంచి ఐదుగురు, పెన్షనర్ల నుంచి ఇద్దరు

ప్రతినిధులను నియమించారు. ట్రస్ట్ సీఈవో గా ప్రభుత్వ అధికారి ఉంటారు. ఉద్యోగులకు సంబంధించిన పూర్తి వివరాలను అప్ లోడ్ చేయాలని, వారి వివరాల ఆధారంగా డిజిటల్ హెల్త్ కార్డులు జారీ చేసి, నగదు రహిత వైద్య సేవలు అందించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. కాగా, డిజిటల్ హెల్త్ కార్డులు జారీ చేయకుండా ఈహెచ్ఎస్ చందా పేరిట ఉద్యోగుల మే నెల వేతనాల్లో 1.5 శాతం కోత విధించడం పట్ల తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధ్యక్షుడు చావా రవి, ప్రధాన కార్యదర్శి వెంకట్ అభ్యంతరం వ్యక్తం చేశారు.

DESK

**పొన్నం ప్రభాకర్**

తెలంగాణలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు తగిన కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీ గుర్తింపు కార్మిక సంఘాల ఎన్నికలను త్వరలో నిర్వహిస్తామని, విలీన ప్రక్రియలో ఎలాంటి వివాదాలు, అడ్డంకులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. ఈరోజు పెద్దపల్లిలో బస్ డిపో నిర్మించే స్థలాన్ని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ విజయ రమణారావుతో కలిసి ఆయన పరిశీలించారు.

బైట్ ... పొన్నం ప్రభాకర్

పిటిసి, పెద్దపల్లి

**సీతక్క**

పేదలకు ఆరోగ్య వరదాయినిగా, అనారోగ్య పరిస్థితుల్లో ఆదుకునే ఆత్మీయ బంధువుగా ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ఉపకరిస్తుందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ములుగు జిల్లా ఇంచర్లలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆమె పంపిణీ చేశారు.

పిటిసి, ములుగు

**పొంగులేటి**

ఇందిరమ్మ ఇళ్ల రెండవ విడత మంజూరు ప్రక్రియ రేపటి నుంచి ప్రారంభమవు తుందని, ఈ దశలో రెండున్నర లక్షల ఇళ్లను లబ్ధిదారులకు మంజూరు చేస్తామని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా, కొండాపురం గ్రామంలో 5 కోట్ల రూపాయలతో పొన్నెకల్లు నుండి కొండాపురం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి ఈరోజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అర్హులైన ప్రతి పేద కుటుంబానికి నాలుగు విడతల్లో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయంతో పక్కా ఇంటి నిర్మాణం చేపట్టడానికి ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని అన్నారు.

PTC, khammam

**బదిలీ**

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో ఒకేసారి 14 జిల్లాల విద్యాశాఖ అధికారులను బదిలీ చేసింది. ఇందులో భాగంగా సంగారెడ్డి డిఈఓ గా రోహిణి, హైదరాబాద్ డీఈవోగా వెంకటేశ్వర్లు, నల్గొండ డీఈవోగా సుశీంధర్ రావు, రంగారెడ్డి డీఈవోగా రేవంతి రెడ్డి బాధ్యతలను చేపట్టనున్నారు.

డెస్క్

**మల్లికార్జున ఖర్గే**

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను శంషాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ భేటీలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భాన్ని.. అలాగే జూన్ 2న తెలంగాణ అవతరణ దినోత్సవం కానుకగా ప్రారంభించబోయే నూతన ప్రభుత్వ పథకాలు, భవిష్యత్ కార్యాచరణపై ఖర్గేతో ముఖ్యమంత్రి చర్చించారు.

పిటిసి, హైదరాబాద్

**సిజేరియన్‌లు**

దేశంలో అత్యధికంగా తెలంగాణలో 62.2 శాతం సిజేరియన్ ప్రసవాలు జరుగుతున్నాయని నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే వెల్లడించింది. ఇది జాతీయ సగటు కంటే మూడు రెట్లు ఎక్కువ. మధుమేహ రోగుల్లోనూ, జాతీయ సగటును దాటిన తెలంగాణలో... పురుషుల్లో 28.2, మహిళల్లో 24.2 శాతం మంది చక్కెర వ్యాధితో బాధపడుతున్నారు.

డెస్క్